క్లుప్తంగా

ఘనంగా ఆలయ వార్షికోత్సవం



ఆలయ ఆవరణలో భక్తుల పల్లకీ సేవ

యాలాల: హనుమాన్ జయంతిని పురస్కరించుకుని ఏటా నిర్వహించే హాజీపూర్ బాకారం ఆంజనేయస్వామి ఆలయ వార్షిక బ్రహ్మోత్సవాలు బుధవారంతో ముగిశాయి. ఈ సందర్భంగా మాజీ సర్పంచ్ ఒంగోనిబాయి శ్రీనివాస్ ఆధ్వర్యంలో పల్లకీ సేవ, పెరుగుబసంతం నిర్వహించగా.. భక్తులు ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం మాజీ సర్పంచ్ మాట్లాడారు. ఆలయ అభివృద్ధికి కృషి చేస్తానని, భక్తులకు ఇబ్బంది కలగకుండా సౌకర్యాలు కల్పిస్తామని పేర్కొన్నారు. ఎంపీపీ బాలేశ్వర్‌గుప్తా పూజలు చేసి, అన్నదానం చేశారు.

చేవెళ్లలో బీజేపీదే విజయం



ప్రచారం చేస్తున్న బీజేపీ నాయకులు

కుల్కచర్ల: చేవెళ్ల పార్లమెంట్ నియోజకవర్గంలో బీజేపీ విజయం ఖాయమని ఆ పార్టీ మహిళా మోర్చా జిల్లా ప్రధాన కార్యదర్శి పట్లోళ్ల సౌమ్యారెడ్డి, ఎంపీ అభ్యర్థి కొండా విశ్వేశ్వర్‌రెడ్డి సోదరి మీరారెడ్డి ధీమా వ్యక్తంచేశారు. బుధవారం మండల పరిధి ఇప్పాయిపల్లి, రాంపూర్ గ్రామాల్లో పార్టీ శ్రేణులు ఇంటింటి ప్రచారం చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడారు. అవినీతి రహిత పాలన బీజేపీతోనే సాధ్యమన్నారు. అవకాశవాదులకు ఓటేస్తే.. దేశం అధోగతి పాలవుతుందని, నిస్వార్థంగా పని చేసే వారికి మద్దతుగా నిలిస్తే.. దేశం అభివృద్ధిలో దూసుకుపోతుందన్నారు. ప్రజలు ఆలోచించి కొండాను గెలిపించాలని కోరారు.

'కొండా'ను గెలిపించండి



మాట్లాడుతున్న రమేష్‌కుమార్

తాండూరు: అవినీతి మరక లేని నాయకుడు, బీజేపీ అభ్యర్థి కొండా విశ్వేశ్వర్‌రెడ్డిని గెలిపించి పార్లమెంట్‌కు పంపించాలని ఆ పార్టీ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు యు.రమేష్‌కుమార్ కోరారు. బుధవారం పార్టీ కార్యాలయంలో నాయకులతో కలిసి ఆయన మాట్లాడారు. తమ ట్రస్టు ద్వారా అనేక సేవా కార్యక్రమాలు చేపడుతున్న కొండాను గెలిపించి, చేవెళ్లను మోదీకి కానుకగా ఇవ్వాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి కృష్ణ ముదిరాజ్, పట్టణ అధ్యక్షుడు నాగారం మల్లేశం, మున్సిపల్ కౌన్సిలర్లు అంతారం లలిత, సాహు శ్రీలత, నాయకులు బాలి శివకుమార్, జుంటుపల్లి వెంకట్, అంతారం కిరణ్ తదితరులు ఉన్నారు.

బోరుమోటార్ల ఏర్పాటుకు చేయూత



బోరుమోటార్‌ను ప్రారంభిస్తున్న హరినాథ్‌రెడ్డి

కొత్తూరు: మండల పరిధిలోని తీగాపూర్ గ్రామంలో బోరు మోటార్ల ఏర్పాటుకు స్థానిక ఎమ్మెల్యే సుమారు రెండు లక్షలు ఆర్థికసాయం చేసినట్లు కాంగ్రెస్ మండల అధ్యక్షుడు హరినాథ్‌రెడ్డి తెలిపారు. గ్రామ పంచాయతీ పరిధిలో నీటి సరఫరా చేసే బోర్లు తరచూ పాడైపోతుండడంతో ఇబ్బందులు ఏర్పడుతున్నాయని ఎమ్మెల్యే దృష్టికి తీసుకెళ్లగా ఆయన స్పందించి సాయం చేసినట్లు వివరించారు. దీంతో పలుచోట్ల బుధవారం కొత్త మోటార్లను బిగించి నీటి సరఫరాను పునరుద్ధరించినట్లు పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యేకు ఆయన కృతజ్ఞతలు తెలిపారు.

మోసాలకు తావులేదు..

మోమిన్‌పేట: తూకం, ధరలో ఎలాంటి మోసాలకు తావు లేదని, దళారులను ఆశ్రయించకుండా.. ప్రభుత్వ కొనుగోలు కేంద్రాలను రైతులు సద్వినియోగం చేసుకోవాలని పీఏసీఎస్ సీఈఓ శేఖర్ సూచించారు. బుధవారం మండల కేంద్రంలోని ప్రాథమిక వ్యవసాయ సహకార పరపతి సంఘం కార్యాలయ ఆవరణలో ధాన్యం, జొన్నల కొనుగోలు కేంద్రాన్ని ఆయన ప్రారంభించి, మాట్లాడారు. రబీలో సాగు నీటి పారుదల సౌకర్యం ఉన్నా.. రైతులు వరి, జొన్న పంటలను సాగు చేశారని తెలిపారు. వరి క్వింటా ఏ గ్రేడుకు రూ.2,203లు, బి గ్రేడుకు రూ.2,183లు, జొన్న క్వింటాకు ప్రభుత్వం మద్దత ధర రూ.3,180లుగా నిర్ణయించిందని చెప్పారు. మార్కెట్‌కు తరలించకుండా కొనుగోలు కేంద్రాల్లో దిగుబడిని విక్రయించుకోవాలని కోరారు.

ఇంటర్ విద్యార్థుల ప్రభంజనం

ఇంటర్ మీడియట్ పరీక్ష ఫలితాల్లో ప్రభుత్వ కళాశాలల విద్యార్థులు అత్యుత్తమ ప్రతిభ కనబరిచారు. ప్రథమ, ద్వితీయ సంవత్సరంలో ఎప్పటిలాగే.. ఈ ఏడు కూడా.. బాలికలే ముందున్నారు. ఫస్ట్ ఇయర్‌లో మొత్తం 6,455 మంది పరీక్ష రాయగా.. 3,428 మంది (53.11 శాతం) విద్యార్థులు ఉత్తీర్ణత సాధించారు. అందులో బాలురు 3,012 మంది పరీక్ష రాయగా.. 1,302 మంది (43 శాతం) పాసయ్యారు. బాలికలు 3,443 మందికి 2,126 మంది (61శాతం) ఉత్తీర్ణులయ్యారు. సెకండ్ ఇయర్‌లో 6,456 మంది పరీక్ష రాయగా.. 3,965 మంది (61 శాతం) విద్యార్థులు పాసయ్యారు. ఇందులో 3,010 మంది బాలురకు 1,613 మంది (59 శాతం) ప్రతిభ చూపగా.. 3,446 మంది బాలికలకు గాను 2,352 మంది (68 శాతం) విజయబావుటా ఎగురవేశారు. ఈ సందర్భంగా అధ్యాపక బృందం, తల్లిదండ్రులు విద్యార్థులను అభినందించారు.

–సాక్షి, నెట్‌వర్క్



శ్రీవాస్తవరెడ్డి (ఎంపీసీ 916) గీరేఖ (సీఈసీ 904)



లీనాకుమారి (బైపీసీ 904) సంధ్యారాణి (బైపీసీ 932)

కస్తూర్బాలో 88శాతం

మోమిన్‌పేట: స్థానిక ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఇంటర్ ద్వితీయ సంవత్సరంలో 79మంది విద్యార్థులు పరీక్ష రాయగా 52మంది (65శాతం) ఉత్తీర్ణత సాధించారు. చంద్రాయన్‌పల్లి కస్తూర్బాగాంధీలో 42మంది పరీక్ష రాయగా 37మంది (88శాతం) పాసయ్యారు.

మెరిసిన రెసిడెన్షియల్

అనంతగిరి: వికారాబాద్ పట్టణం కొత్తగడి టీఎస్‌డబ్ల్యూఆర్ బాలికల కళాశాలలో విద్యార్థులు ఉత్తమ ఫలితాలు సాధించారని ప్రిన్సిపాల్ అప ర్ణ తెలిపారు. సెకండ్ ఇయర్‌లో 97శాతం, ఫస్టియర్‌లో 85 శాతం ఫలితాలు వచ్చాయన్నారు.



జెస్సికా (ఎంపీసీ 463) దీక్షిత (బైపీసీ 432)



ఆసిఫా నౌషీన్ (బైపీసీ 985) శ్రావణి (ఎంపీసీ 980)



శివగారి పూజ (బైపీసీ 958) ఎం.నవీన్ (ఎంపీసీ 936) జె.అరుణాదేవి (బైపీసీ 935) ఇ.పావని (ఎంపీసీ 929)



రాహూల్ చౌహాన్ (ఎంపీసీ 836) కృష్ణకుమార్ (ఎంపీసీ 835) కె.అరవింద్ (ఎంపీసీ 454) కె.ప్రభాస్ (ఎంపీసీ 445)

మహాత్మా జ్యోతిబా పూలేలో 89శాతం



బి.శ్రావణి (ఎంపీసీ 443) టి.నవనీత (బైపీసీ 413) కె. అశ్విని (బైపీసీ 408)

కొడంగల్ రూరల్: ఇంటర్ ఫలితాల్లో ప్రభుత్వ జూనియర్, మహాత్మాజ్యోతిబా పూలే బీసీ గురుకుల, కస్తూర్బాగాంధీ, గిరిజన గురుకుల విద్యాలయాల విద్యార్థులు ఉత్తమ మార్కులు సాధించారు. పట్టణంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఫస్ట్ ఇయర్‌లో 199మంది విద్యార్థులకు గాను 132 మంది (66.3శాతం) ఉత్తీర్ణత సాధించారు. సెకండ్ ఇయర్‌లో 170మంది విద్యార్థులకు 84మంది (49.4శాతం) పాసయ్యారు. పాతకొడంగల్ గ్రామశివారు గిరిజన గురుకుల విద్యాలయంలో ఫస్ట్ ఇయర్‌లో 24మంది విద్యార్థులకు గాను 17మంది (78.56శాతం). సెకండ్ ఇయర్‌లో 23మందికి 17మంది (61.56శాతం) ఉత్తీర్ణత సాధించారు. మహాత్మా జ్యోతిబా పూలే బీసీ గురుకుల విద్యాలయంలో ఫస్ట్ ఇయర్‌లో 124మందికి 91మంది (73శాతం) ఉత్తీర్ణత సాధించగా.. సెకండ్ ఇయర్‌లో 117మందికి 104మంది (89శాతం) ఉత్తీర్ణత సాధించారు. పట్టణశివారు కస్తూర్బాలో ఫస్ట్ ఇయర్‌లో 68మందికి 59 మంది (87.84శాతం) ఉత్తీర్ణత సాధించారు. ఈ సందర్భంగా ఆయా కళాశాలల అధ్యాపక బృందం విద్యార్థులను అభినందించారు.



పవన్ కుమార్‌కు (ఎంపీసీ 467) మణిదీప్‌కు (ఎంపీసీ 465)



వెంకటేశ్ (బైపీసీ 428) స్వాతి (ఎంపీసీ 903)

ప్రతిభ చాటిన పేదింటి విద్యార్థులు



శివకుమార్ (బైపీసీ 922)

పరిగి: ఇంటర్‌లో పరిగి ప్రాంత విద్యార్థులు సత్తాచాటారు. దినసరి కూలీలు, వ్యవసాయం కుటుంబాల నుంచి వచ్చిన వారే అత్యుత్తమ ప్రతిభ చూపారు. తుంకుల్‌గడ్డ ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఫస్ట్ ఇయర్‌లో 146 మంది విద్యార్థులకు గాను 50 మంది పాసయ్యారు. సెకండ్ ఇయర్‌లో 163 మందికి గాను 113 మంది ఉత్తీర్ణత సాధించారు. మహాత్మ జ్యోతిరావు పూలే బీసీ బాలుర గురుకుల పాఠశాలలో మొదటి సంవత్సరం 57మందికి 48 ఉత్తీర్ణత సాధించారు.



హైమావతి (ఎంపీసీ 466) సంధ్యారాణి (బైపీసీ 436)

సత్తా చాటిన 'సంఘం'

అనంతగిరి: ఇంటర్ ఫలితాల్లో వికారాబాద్ సంఘం లక్ష్మీబాయి గురుకుల బాలికల కళాశాల విద్యార్థినులు ఉత్తమ ప్రతిభ చాటారు. ఫస్టియర్‌లో 96.4శాతం, సెకండ్ ఇయర్‌లో 09.7 శాతం పాసయినట్లు ప్రిన్సిపాల్ తెలిపారు.

లక్ష్యం ఎంబీబీఎస్..



బొల్లె ఆదిత్య (బైపీసీ 917) మహ్మద్ ముజమ్మిల్ (కామర్స్. 480)

యాలాల: బండమీదిపల్లికి చెందిన విద్యార్థి బొల్లె నర్సింహులు, పద్మ దంపతుల కుమారుడు ఆదిత్యవర్ధన్ హైదరాబాద్‌లోని మహాత్మ జ్యోతి బాపులే గురుకుల పాఠశాలలో ఇంటర్ చదివాడు. బైపీసీ సెకండియర్ ఫలితాల్లో 917 మార్కులతో సత్తాచాటాడు. ఈ సందర్భంగా ఆదిత్య మాట్లాడుతూ.. ఎంబీబీఎస్ సాధించడమే లక్ష్యమని తెలిపారు. అదే విధంగా కోకట్ గ్రామానికి చెందిన మౌలాన, సమీనా బేగం దంపతుల కుమారుడు మహ్మద్ ముజమ్మిల్ మొదటి సంవత్సరం కామర్స్ గ్రూపులో 500లకు గాను 480 మార్కులు సాధించాడు.

మెడిసిన్ టార్గెట్..



విష్ణు (బైపీసీ 940)

బొంరాస్‌పేట: మండల పరిధి లింగన్‌పల్లికి చెందిన విష్ణు చిల్కూరు సోషల్ వెల్ఫేర్ జూనియర్ కళాశాలలో బైపీసీ చదువుతున్నాడు. ఇంటర్ ఫలితాల్లో 940 మార్కులు సాధించి, ఉత్తమ ప్రతిభను చాటుకున్నాడు. నాలుగో తరగతి వరకు కొడంగల్, పదో తరగతి వరకు కల్వకుర్తి గురుకులంలో చదివాడు. ఈ సందర్భంగా మెడిసిన్ చేయడమే లక్ష్యమని విష్ణు చెప్పాడు.

టీఎస్‌డబ్ల్యూఆర్ఎస్ హవా..



శివప్రసాద్ (బైపీసీ 969) అర్జున్ ప్రసాద్ (ఎంపీసీ 944)

అనంతగిరి: వికారాబాద్ టీఎస్‌డబ్ల్యూఆర్ఎస్(బాలుర)శివారెడ్డిపేట కళాశాల విద్యార్థులు ఇంటర్‌లో సత్తా చాటారు. ఫస్టియర్‌లో 70 శాతం, సెకండ్ ఇయర్‌లో 73శాతం పాసయ్యారని ప్రిన్సిపాల్ ప్రవీణ్‌కుమార్ తెలిపారు.

వెనుకబడిన పెద్దేముల్

పెద్దేముల్: ఇంటర్ ఫస్టియర్ ఫలితాల్లో వెనుకబడినా.. ద్వితీయంలో కాస్త మెరుగైన ఫలితాలు వచ్చాయి. ప్రభుత్వ జూనియర్ కళాశాలలో మెత్తం 58 మంది విద్యార్థులు పరీక్ష రాయగా.. 12 మంది (20శాతం) ఉత్తీర్ణత సాధించారు. ద్వితీయంలో 72 మందికి 43 మంది (60శాతం) పాసయినట్లు అధ్యాపకుడు రమేష్ తెలిపారు.



నాగేశ్వరి (సీఈసీ 398) సాత్విక (ఎంపీసీ 349/470)

మెరిసిన మోడల్ స్కూల్

తాండూరు రూరల్: జినుగుర్తి తెలంగాణ మోడల్ స్కూల్, కళాశాల మొదటి సంవత్సరంలో 79 మంది గాను 59 మంది ఉత్తీర్ణత సాధించారు. ద్వితీయంలో 77 మందికి 53 మంది పాసయినట్లు ప్రిన్సిపాల్ ప్రకాష్‌గౌడ్ తెలిపారు. సెకండ్ ఇయర్‌లో 77మందికి 53 మంది ఉత్తీర్ణత సాధించినట్లు వెల్లడించారు.



నందిని (బైపీసీ 457 అనూష (బైపీసీ 957)



ఉమారాణి (సీఈసీ 901) గోవర్ధన్ (బైపీసీ 858)

బంట్వారం మోడల్ స్కూల్..

బంట్వారం: తెలంగాణ మోడల్ స్కూల్, జూనియర్ కళాశాల విద్యార్థులు ఇంటర్ ఫలితాల్లో సత్తా చాటారు. ప్రథమ సంవత్సరంలో 63 మంది పరీక్ష రాయగా.. 14 మంది ఉత్తీర్ణులయ్యారు. ద్వితీయ సంవత్సరంలో 66 మందికి.. 27 మంది పాసయ్యారు.

ప్రభుత్వ జూనియర్ కళాశాలలో..



మౌనిక (ఎంపీసీ 455/470) అక్షయ (సీఈసీ 457/500) అంజలి (బైపీసీ 958) మహాలక్ష్మి (ఎంపీసీ 966)



ఫైమాబేగం (సీఈసీ 927)

అనంతగిరి: వికారాబాద్ ప్రభుత్వ జూనియర్ కళాశాల ఫస్టియర్‌లో 45.37 శాతం, సెకండ్ ఇయర్‌లో 66.37 శాతం విద్యార్థులు ఉత్తీర్ణత సాధించారని ప్రిన్సిపాల్ సురేష్ కుమార్ తెలిపారు.

గురుకుల ప్రభంజనం

తాండూరు టౌన్: తెలంగాణ గురుకుల, ప్రభుత్వ జూనియర్ కళాశాల విద్యార్థులు ఇంటర్ ఫలితాల్లో ప్రైవేట్‌కు ధీటుగా రాణించారు. టీఎస్ బాలికల గురుకుల కళాశాల ఫస్టియర్‌లో 90 శాతం, సెకండియర్‌లో 95.4 శాతం ఉత్తీర్ణత సాధించినట్లు ప్రిన్సిపాల్ తెలిపారు.



ఆర్.సరిత (ఎంపీసీ 980) పి.వర్షిణి (ఎంపీసీ 467)

మైనార్టీ గురుకులంలో..

అనంతగిరి: వికారాబాద్ శివారెడ్డిపేట తెలంగాణ మైనార్టీ గురుకుల బాలుర కళాశాల విద్యార్థులు అత్యుత్తమ మార్కులతో సత్తా చాటారు. ఫస్టియర్‌లో 70 శాతం, సెకండ్ ఇయర్‌లో 95.5శాతం పాసయ్యారని ప్రిన్సిపాల్ ఫకీరా రాత్లావత్ తెలిపారు.



మురళీకృష్ణ (ఎంపీసీ 963) సైఫ్ (ఎంపీసీ 450)

మైనార్టీ గురుకుల బాలికలు భళా



హారిక (ఎంపీసీ 466/470) మధిహ (బైపీసీ 436) నుస్‌బా (బైపీసీ 436)



అస్మాబేగం (బైపీసీ 989)



అంజుమ్ (ఎంపీసీ 975)

అనంతగిరి: వికారాబాద్ శివారెడ్డిపేట మైనార్టీ గురుకుల బాలికల కళాశాల విద్యార్థులు అత్యుత్తమ మార్కులు సాధించారు. ఫస్టియర్‌లో 96శాతం, సెకండియర్‌లో 95శాతం ఫలితాలు వచ్చినట్లు ప్రిన్సిపాల్ తెలిపారు.

జూనియర్ కళాశాలలో..

దోమ: ప్రభుత్వ జూనియర్ కళాశాల ఇంటర్ ప్రథమ సంవత్సరంలో 35.7 శాతం, ద్వితీయ సంవత్సరంలో 66.12 శాతం ఫలితాలు సాధించినట్లు ప్రిన్సిపాల్ మంజుల తెలిపారు.



వైష్ణవి (ఎంపీసీ 964/1000) అనిల్ (ఎంపీసీ 410/470)

ప్రైవేట్ కళాశాలల విజయ కేతనం



ఇందు (ఎంపీసీ 467) చందన (బైపీసీ 436) షయిస్తా బేగం (బైపీసీ 966) ముస్కాన్ ఖాతూన్ (సీఈసీ 964)



అఫియా మహజబీన్ (బైపీసీ 437) హారిక (ఎంఈసీ 489) సాహితి (ఎంపీసీ 990) ముసబ్ ఖాన్ (బైపీసీ 988)

అనంతగిరి: ఇంటర్ ఫలితాల్లో వికారాబాద్ ఏసీఆర్ భృంగీ జూనియర్ కళాశాల విద్యార్థులు అత్యధిక మార్కులతో ఉత్తీర్ణులయ్యారని కళాశాల కార్యదర్శి ప్రమీల చంద్రశేఖర్ ఒక ప్రకటనలో తెలిపారు. ఫస్టియర్ ఎంపీసీలో ఇందు 467 మార్కులు, బైపీసీలో చందన ప్రీతి 436, కీర్తి 431 మార్కులు సాధించారు. సెకండియర్ ఎంపీసీలో అస్మియా అంజుమ్ 978, బీపీసీలో షయిస్తా బేగం 966, సీఈసీలో ముస్కాన్ ఖాతూన్ 964 మార్కులు సాధించారు.

'సిద్దార్థ' విజయకేతనం..

ఇంటర్‌లో తమ విద్యార్థులు అత్యుత్తమ మార్కులు సాధించారని సిద్దార్థ జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ కూర జయదేవ్ ఒక ప్రకటనలో తెలిపారు. ద్వితీయ సంవత్సరం ఎంపీసీలో సాహితి 990, బైపీసీలో ముసబ్‌ఖాన్ 988, సీఈసీలో ముజాఫ్ ఖాన్ 950, ఎంఈసీలో నిహారికా 921 మార్కులు సాధించారు. ఫస్టియర్ ఎంపీసీలో నితీన్‌కుమార్ 463, బైపీసీలో అఫియా మహజబీన్ 437, సీఈసీలో సనా అఫ్రీన్ 479, హారిక 489మార్కులతో ఉత్తీర్ణత సాధించారు.

'వికాస్' విజయకేతనం..

వికారాబాద్ పట్టణంలోని వికాస్ జూనియర్ కళాశాల విద్యార్థులు ఇంటర్ ఫలితాల్లో అత్యుత్తమ మార్కులతో సత్తా చాటారని కళాశాల ప్రిన్సిపాల్ శ్రీనివాస్ ఒక ప్రకటనలో తెలిపారు. ద్వితీయ సంవత్సరం బైపీసీలో భార్గవి 927, సీఈసీలో మహ్మద్ సాహిల్ 928, హెచ్ఈసీలో మల్లేశ్వరి 863 మార్కులు సాధించారు. ఫస్టియర్ సీఈసీలో ఆకాష్ 463 మార్కులు సాధించినట్లు పేర్కొన్నారు.

కమ్ముకొస్తున్న మబ్బులు

- ఆందోళనలో అన్నదాతలు
- ప్రారంభం కాని కొనుగోలు కేంద్రాలు



హార్వెస్టర్‌తో పంట కోయిస్తున్న రైతు

దౌల్తాబాద్: మూలిగే నక్కపై తాటిపండు పడ్డట్లుగా తయారైంది రైతుల పరిస్థితి. మరో మూడు నాలుగు రోజుల్లో వర్షాలు పడే అవకాశం ఉందని వాతావరణ శాఖ హెచ్చరికలతో కర్షకులకు కంటి మీద కునుకు లేకుండా పోయింది. వాతావరణంలో ఏర్పడుతున్న మార్పుల వలన ఉక్కిరిబిక్కిరవుతున్నారు. కమ్ముకొస్తున్న మబ్బులు వారిని ఒక్కచోట నిలవనీయడంలేదు.

వరుణుడు వర్షిస్తే.. నష్టం

మండలంలో సుమారు 4,689 ఎకరాల్లో వరి సాగు అయింది. యాసంగిలో సాగయిన వరి కోతలకు రైతులు సిద్ధంగా ఉన్నారు. కొందరు ఇప్పటికే కోతలు పూర్తి చేసి, ధాన్యాన్ని రాశులుగా పోశారు. మండలంలో ఐకేపీ, కోఆపరేటివ్ సహకార కార్యాలయం ద్వారా ఇప్పటి వరకు ఒక్క ధాన్యం కొనుగోలు కేంద్ర ప్రారంభించకపోవడంతో ఏం చేయాలో అన్నదాతలకు పాలుపోవడం లేదు. తూకం వేయడంలో జాప్యం వలన పొలాల్లోనే పడిగాపులు కాస్తున్నారు. ఇప్పటికే 30శాతం మంది రైతులు నూర్పిడి చేశారు. వర్షాలు పడితే కోలుకోలేని భారీ నష్టం వాటిల్లే ప్రమాదం ఉందని, త్వరగా కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేయాలని కోరుతున్నారు. వర్షం పడితే అన్నదాతకు నష్టం తప్పదు. మండలంలో చెరువుల, బోర్ల కింద రైతులు వరిని సాగు చేశారు. తీరా పంటలు చేతికొచ్చే సమయాల్లో వాతావరణం అనుకూలించక దిగుబడులు తగ్గి, కనీసం పెట్టుబడులన్నా వస్తాయో లేదోనన్న బెంగ రైతులను వెంటాడుతోంది. ప్రస్తుతం ఎకరాకు రూ.10వేల నుంచి 15వేల వరకు పెట్టుబడి పెట్టామని కర్షకులు చెబుతున్నారు. 20రోజులు వాతావరణం అనుకూలిస్తే కోతలు పూర్తయి, డబ్బులు చేతికందనున్నాయి. ఇలాంటి సమయంలో వర్షం పడితే.. పూర్తి స్థాయిలో నష్టపోకతప్పదని అన్నదాతలు ఆందోళన చెందుతున్నారు.

భయపెడుతున్న మబ్బులు



రెండు ఎకరాల్లో వరి సాగు చేశాను. కోతకోయడానికి సిద్ధంగా ఉన్న. కానీ కొనుగోలు కేంద్రాలు ప్రారంభించలేదు. ఆకాశంలో మబ్బులు భయపెడుతున్నాయి. వర్షం పడితే పెట్టుబడి కోల్పోతాను. వెంటనే కేంద్రాలు ప్రారంభిస్తే బాగుంటుంది.

– జనార్దన్‌రెడ్డి, రైతు నందారం